# అష్టావధానం

21-01-2010






సి.పి.బ్రౌన్ అకాడమీ, హైదరాబాద్
పొట్టి శ్రీరాములు తెలుగు యూనివర్సిటీ సంయుక్త నిర్వహణలో



సి.పి. బ్రౌన్ అకాడమీ, పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం సంయుక్తాధ్వర్యంలో 21-01-2010, సాయంత్రం 6గంటలకు ఎన్.టి.ఆర్. కళామండపంలో జరిగింది.

శ్రీమతి డి. సుజాతాదేవి అతిథులకు ఆహ్వానం పలికి అకాడమీ కార్యకలాపాలు వివరించారు.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన పొట్టిశ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సెలర్ ఆచార్య అనుమాండ్ల భూమయ్యగారు తెలుగులో మాత్రమే ఉన్న అష్టావధానాల గురించి, తెలుగు పద్యంలోని వైశిష్ట్యం గురించి వివరించారు. విశిష్ట అతిథి అవధానిగారి గురువర్యులు అయిన ప్రసిద్ధ అవధాని శ్రీ ఆశావాది ప్రకాశరావుగారు శిష్యుణ్ణి ఆశీర్వదించారు. అవధాన నిర్వాహకులైన శ్రీ రాపాక ఏకాంబరాచార్యులు గారు అష్టావధానం గురించి వివరించారు.

ఎనమండుగురు పృచ్ఛకుల నుంచి వచ్చే ప్రశ్నలకు పద్యరూపంలో సమాధానమిస్తూ, అవధాని శ్రీ ఆముదాల మురళిగారు, అప్రస్తుత ప్రసంగ కర్త శ్రీ వి.వి. సత్యప్రసాద్‌గారికి దొరక్కుండా అష్టావధానం పూర్తి చేశారు.

ఈ అవధానంలో శ్రీ జి.వి. హరనాథ్ నిషిద్ధాక్షరి అంశాన్ని, శ్రీ సాధన నరసింహాచార్య అనువాదము గురించి, శ్రీ ఎం. దత్తాత్రేయశర్మ పురాణ పఠనము, శ్రీ చీకోలు సుందరయ్య ఆశువును అడగగా, శ్రీ కె. ఆదిశేషు సమస్యను, శ్రీ వాద్రేవు సత్యప్రసాద్ అప్రస్తుతప్రసంగము, శ్రీమతి భ్రమరాంబిక దత్తపదిని, శ్రీమతి బి. వాణి వర్ణన గురించి ప్రశ్నించారు.

అవధాన శిరోమణి శ్రీ ఆముదాల మురళి అలవోకగా అందర్నీ మెప్పించి వారడిగిన రీతిలో పద్యాలు చెప్పి చివరగా అన్ని పద్యాలనూ ధారణ చేసి మెప్పించారు.

అకాడమీ మేనేజర్ శ్రీ పి.వి. సుబ్బారావుగారి వందన సమర్పణతో సభ ముగిసింది.

⋆⋆⋆